# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 337 | పేజీలు: 4 | వెల: 4/- | శుక్రవారం ● 21, జూన్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## రాజ్యసభ పక్షనేతగా జెపి నడ్డా?

### నాలుగు రాష్ట్రాల ఎన్నికల కోసం నడ్డా కొనసాగింపు



న్యూఢిల్లీ,జూన్21(నమస్తే ఉదయం): బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా రాజ్యసభలో ఆ పార్టీ నేతగా కొనసాగే అవకాశాలున్నాయని తెలుస్తోంది. జేపీ నడ్డా బీజేపీ అధ్యక్ష పదవి ఈ నెలతో ముగియనుంది. అయితే మరికొద్ది మాసాల్లో నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల క్రతువు పూర్తయ్యే వరకు పార్టీ అధినేతగా కొనసాగాలంటూ పార్టీలోని అగ్రనాయకత్వం జేపీ నడ్డాకు సూచించినట్లు సమాచారం.అనంతరం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా మరొకరికి నియమించే అవకాశముంది. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్ నుంచి జేపీ నడ్డా రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. తాజాగా మోదీ కేబినెట్‌లో ఆయన ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

మిగతా.. 2లో

# సింగరేణికి అన్యాయం చేయను!

### గనులపై ప్రధానికి నివేదిస్తా: కిషన్‌రెడ్డి
### తెలంగాణలోని గనుల మీద సింగరేణికి
### గుత్తాధిపత్యాన్ని పునరుద్ధరించండి
### బ్లాకులన్నీ కేటాయిస్తేనే సింగరేణి మనుగడ
### కేంద్రాన్ని కోరిన ఉప ముఖ్యమంత్రి భట్టి
### దేశవ్యాప్త బొగ్గు గనుల వేలం ప్రారంభం
### సింగరేణి అక్రమాలపై
### సీబీఐ విచారణ కోరే దమ్ముందా?
### సంస్థ ప్రైవేటీకరణపై దుష్ప్రచారం: బండి




హైదరాబాద్, జూన్ 21(నమస్తే ఉదయం): తెలంగాణ బిడ్డగా సింగరేణికి అన్యాయం చేయబోనని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. సింగరేణి భవిష్యత్తు విషయంలో తెలంగాణ ప్రభుత్వానికే కాకుండా 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వానికి కూడా బాధ్యత ఉంటుందని సింగరేణిపై తెలంగాణ ప్రభుత్వానికే కాకుండా కేంద్రానికి కూడా బాధ్యత ఉంటుందని గుర్తు చేశారు. గనులను ఆదాయం కోసం వేలం వేయడం లేదని, సుప్రీంకోర్టు తీర్పు ఆదేశాల నేపథ్యంలో పారదర్శక విధానాలను పాటించే క్రమంలో వేలం వేస్తున్నామని చెప్పారు. శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో పదో విడత దేశవ్యాప్త బొగ్గుగనుల వేలాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బొగ్గు శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, గత పదేళ్లుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాల వల్ల ఇతర కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలతో పోలిస్తే బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి వెనుక బడిందని చెప్పారు. దేశీయంగా బొగ్గు ఉత ్పత్తిని పెంచుకుంటూ దిగుమతులను క్రమంగా తగ్గించుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెల్ల కాగితాలపై రాస్తే బొగ్గు గనులు కేటాయించే వారని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. గనుల కేటాయింపులో కోలిండియాకు ఇచ్చినట్లు సింగరేణికి కూడా ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఒడిశాలోని నైనీ బ్లాకులో బొగ్గు ఉత్పత్తి కోసం అక్కడ కొలువైన బీజేపీ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతామని ప్రకటించారు. పదేళ్ల కిందట కరెంట్ కోసం తెలంగాణలో పారిశ్రామికవేత్తలు ధర్నాలు చేసేవారని, రోజుకు కొన్ని గంటలే కరెంటు ఇచ్చే వారని, వ్యవసాయానికి కూడా కరెంట్ సరిగా అందేది కాదని కిషన్‌రెడ్డి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లలో అనుసరించిన విధానాల వల్లే విద్యుత్‌రంగంలో సాధికారత సాధించి, కరెంటు కొరత తీరిందని వ్యాఖ్యానించారు. బొగ్గు బ్లాకుల వేలంతో కేంద్రానికి వచ్చే ఆదాయమంటూ ఏమీ లేదని, మొత్తం ఆదాయం రాష్ట్రానికే వస్తుందని మంత్రి చెప్పారు.

#### రాష్ట్రంలో బ్లాక్‌లకు వేలం వద్దు: భట్టి

కోల్‌బెల్ట్‌లో సింగరేణి గనుల మధ్యలో ఉన్న బ్లాకులను వేలం వేసే ప్రయత్నాలను

మిగతా.. 2లో



సీఎం రేవంత్ రెడ్డికి కండువా కప్పుతున్న మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

## రైతుల సంక్షేమం కోసమే పోచారం కాంగ్రెస్‌లో చేరిక

హైదరాబాద్,జూన్ 21 (నమస్తే ఉదయం): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మాజీ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పార్టీలోకి ఆహ్వానించేందుకు కాంగ్రెస్ 'ఆకర్ష్' ఆపరేషన్ ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా రేవంత్ ఇంటి దగ్గర జరిగిన ఈ భేటీలో దేవాదాయ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సహా పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో మాట్లాడిన రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసమే పోచారం కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు.



తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా పోచారం శ్రీనివాస్ రెడ్డిని కలిసామని, పెద్దలుగా అండగా నిల బడాలని కోరినట్లు రేవంత్ చెప్పారు. రైతుల సంక్షేమంపై వారి సలహాలు సూచనలు తీసుకుని ముందుకెళతామని ఈ సందర్భంగా రేవంత్ వెల్లడించారు. రైతులకు సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి విధాన నిర్ణయం తీసుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం తన సలహా తీసు కుంటుందని చెప్పారు. నిజామాబాద్‌లో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు పోచారం శ్రీనివాస్‌రెడ్డి సహకారం తీసుకుంటామన్నారు. ఆయనకు తగిన పదవి కూడా వస్తుందని, రైతులకు రుణమాఫీ చేసేందుకు మార్గదర్శకాలను రూపొందించడంపై నేటి మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

రైతులకు రేవంత్ మంచి చేస్తున్నాడని పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీలో చేరిన క్రమంలో వెల్లడించారు. రేవంత్ చేస్తున్న రైతు అనుకూల నిర్ణయాలకు రైతు బిడ్డగా గర్విస్తున్నానని చెప్పారు. రేవంత్ యువకుడు ఇంకా 20 ఏండ్లు రాష్ట్రాన్ని పాలిచ్చే సత్తా రేవంత్‌కి ఉందని పోచారం అభిప్రాయం వ్యక్తం చేశారు. తాను ఎన్నో పదవులు అనుభవించానని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

2023 అసెంబ్లీ ఎన్నికల్లో బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డిపై పోచారం శ్రీనివాస్ రెడ్డి 23,464 ఓట్ల తేడాతో గెలుపొందారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి గతంలో 2019 జనవరి నుంచి 2023 వరకు తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా పనిచేశారు. బీఆర్ఎస్ హయాంలో 2014 నుంచి 2019 వరకు వ్యవసాయ శాఖ మంత్రిగా కూడ పనిచేశారు.

# ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ

### ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రుణమాఫీ
### కేబినేట్ భేటీలో కీలక నిర్ణయం
### ఐదేళ్ల కాలంలో తీసుకున్న రుణాలకు వర్తింపు
### 2018 డిసెంబరు 11 కటాఫ్ తేదీగా నిర్ణయం
### 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9 వరకు పరిగణన
### మీడియాకు వివరాలు వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జూన్21(నమస్తే ఉదయం): వ్యవసాయం అంటే దండగ కాదు పండగ చేయటమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని.. అందుకోసం రైతుకు పంట రుణమాఫీ చేసేందుకు తమ మంత్రివర్గం ఆమోదం తెలిపినట్టుగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం (జూన్ 21న) మంత్రివర్గ సమావేశం అనంతరం.. సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు..

#### ఏకకాలంలో రుణమాఫీ..

అసెంబ్లీ ఎన్నికల సమయంలో వరంగల్‌లో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన రైతు డిక్లరేషన్‌కు అనుగుణంగా అన్నదాతలకు ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయనున్నట్టు రేవంత్ రెడ్డి ప్రకటించారు. కాగా, ఈ రుణమాఫీతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 47 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుందని.. తాము నిర్ణయించుకున్న తుది గడువు (ఆగస్టు 15వ తేదీ)లోపు రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

#### రుణమాఫీ కటాఫ్ తేదీ..

బీఆర్ఎస్ ప్రభుత్వం 2014లో మొదటిసారి రూ.16 వేల కోట్లు, 2018లో రెండో సారి రూ.12వేల కోట్లు రుణమాఫీ చేసిందని రేవంత్ రెడ్డి వివరించారు. అయితే అప్పటి సర్కార్ 2018 డిసెంబరు 11 కటాఫ్ తేదీగా నిర్ణయించిందని తెలిపిన రేవంత్ రెడ్డి.. తన ప్రభుత్వం 2018 డిసెంబర్ 12 నుంచి మొదలు పెట్టి 2023 డిసెంబరు 9 వరకు కటాఫ్ తేదీగా నిర్ణయించినట్టు పేర్కొన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలోని రైతులు తీసుకున్న

మిగతా.. 2లో



ఆచార్య జయశంకర్

## స్ఫూర్తి ఆదర్శం

### ఆయన స్ఫూర్తితోనే మరింత ముందుకు
### నివాళి అర్పించిన సిఎం రేవంత్ తదితరులు

హైదరాబాద్,జూన్21 (నమస్తే ఉదయం): తెలంగాణ కోసం జరిగిన మహోద్యమంలో ఆచార్య జయశంకర్

మిగతా.. 2లో



రాష్ట్ర సచివాలయంలో మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క



క్యాంటీన్‌లో తిను బండారులను తీసుకోవటానికి టోకెన్ కొనుగోలు చేసిన మంత్రి సీతక్క

## మహిళా శక్తి క్యాంటీన్‌లు నాణ్యతకు మారుపేరుగా నిలవాలి: మంత్రి సీతక్క


### ఆగస్టు 15 నాటికి పాఠశాల విద్యార్థులకు రెండో జత దుస్తులు సమీక్షలో మంత్రి సీతక్క

హైదరాబాద్,జూన్ 21 (నమస్తే ఉదయం): రాష్ట్రంలో మహిళా స్వయంసహాయక సంఘాలతో ఏర్పాటు చేస్తున్న మహిళాశక్తి క్యాంటీన్లు ఒక బ్రాండ్‌గా ఎదగాలని ఆకాంక్షించారు.

గ్రామీణ మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మార్చడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..."ప్రజాపాలనలో మహిళల సాధికారతకు పెద్దపీట వేస్తున్నాం.ప్రజల అవసరాలు,వనరుల లభ్యతకు తగ్గట్టుగా 'మహిళా శక్తి' బిజినెస్ మోడల్ ఉండాలి స్థానికంగా లభ్యమయ్యే వస్తువుల ఆధారంగా వ్యాపారం చేస్తే అద్భుతాలు సాధించ గలం. ఆధార్ కేంద్రాలు,మీ-సేవ సెంటర్లు, పౌల్ట్రీ, డెయిరీ వ్యాపారాలు, క్యాంటీన్లు,స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసేందుకు మహిళా సంఘాలకు రుణ సౌకర్యం కల్పిస్తున్నాం పర్యాటక కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు,జాతీయ రహదారుల వెంట మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభిస్తాం. ఇవి నాణ్యతకు మారుపేరుగా నిలవాలి.పల్లె రుచులు,ఇప్ప పువ్వు లడ్డులు, నన్నారి వంటి సంప్రదాయ ఆహార పానీయాలను పట్టణాలకు పరిచయం చేయాలి. క్యాంటీన్లకు భూకేటాయింపులు, రాయితీలు ఇస్తాం. హైదరాబాద్ నలుమూలల శిల్పారామాలు ఏర్పాటు చేసి డ్వాక్రా బజార్లను ప్రారంభించాలి.వచ్చే అయిదేళ్లలో మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల బ్యాంకు రుణాలు అందిస్తాం" అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# సుస్థిరతకే దేశ ప్రజల ఓటు

### ఎన్‌డిఎ విజయంతో మరోమారు అధికారం
### కాశ్మీర్‌లో ఎన్నికల తరవాత రాష్ట్రహోదా
### అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోడీ



శ్రీనగర్,జూన్21(నమస్తే ఉదయం): 'సుస్థిరత'కే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు పెద్దపీట వేశారని, సుస్థిరతను కోరుకుంటున్నామనే సందేశాన్ని ఎన్నికలు ఫలితాలు చాటిచెప్పాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రావడాన్ని ప్రస్తావిస్తూ, సుస్థిర ప్రభుత్వమనే కొత్త శకంలోకి దేశం అడుగుపెట్టిందన్నారు. జమ్మూ కశ్మీర్‌కు త్వరలోనే తిరిగి రాష్ట్ర హోదా కలిగించున్నామనే సంకేతాలిస్తూ, అసెంబ్లీ ఎన్నికల ద్వారా కశ్మీర్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడే సమయం ఎంతో దూరంలో లేదని ప్రధాన మంత్రి అన్నారు.ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీనగర్‌లో రెండ్రోజుల పర్యటనలో ఉన్న ప్రధాని శుక్రవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో

మిగతా.. 2లో

## రెండురోజుల పర్యటనకు బంగ్లా ప్రధాని రాక


### షేక్ హసీనాకు ఎయిర్‌పోర్టులో స్వాగతం



న్యూఢిల్లీ,జూన్21(నమస్తే ఉదయం): బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా రెండు రోజుల పర్యటన కోసం శుక్రవారం భారత్ చేరుకున్నారు. న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బంగ్లా ప్రధాని హసీనాకు కేంద్ర సహాయ మంత్రి కృతివర్ధన్ సింగ్ స్వాగతం పలికారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత్ పర్యటనతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత బలపడతాయని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. భారత్ పొరుగునున్న దేశాల్లో నమ్మకమైన కీలక భాగస్వామి దేశం బంగ్లాదేశ్ అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం కొత్తగా ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. దేశానికి వస్తున్న ద్వైపాక్షిక దేశం బంగ్లాదేశ్ అని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పర్యటనలో ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా భారత రాష్ట్రపతి దౌపది ముర్ము,

మిగతా.. 2లో

## స్పీకర్‌గా అయ్యన్న పాత్రుడు



అమరావతి,జూన్21(నమస్తే ఉదయం): ఏపీ అసెంబ్లీ స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్పీకర్ పదవి కోసం ఒకే ఒక నామినేషన్ రావడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. తెదేపాలో సీనియర్ నేతగా కొనసాగుతున్న అయ్యన్న.. కూటమి ఎమ్మెల్యేల్లో అత్యంత సీనియర్ నేత. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టిన ఏడాది 1983లో తొలిసారి నర్సీపట్నం నుంచి విజయం సాధించారు. ఇప్పటి వరకు ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఒకసారి అనకాపల్లి ఎంపీగానూ విజయం సాధించారు. పలుశాఖలకు మంత్రిగా పనిచేశారు. గతంలో కంటే ఈసారి 24,756 ఓట్ల మెజార్టీతో నర్సీపట్నం ప్రజలు గెలిపించారు. ఏకగ్రీవం కావడంతో శనివారం ఉదయం అసెంబ్లీలో అధికారిక ప్రకటన చేయనున్నారు. తదుపరి ఆయనను స్పీకర్ స్థానంలో కూర్చోబెడతారు.


వ్యవసాయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో యోగా చేస్తున్న శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, ఉద్యోగులు



యోగా చేస్తున్న బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యతిపతి శ్రీధర్,


వ్యవసాయ విశ్వవిద్యాలయంలో యోగా చేస్తున్న విద్యార్థులు

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో
# ఘనంగా యోగా డే



అత్తాపూర్ లక్ష్మీ నగర్ పార్కులో జరిగిన యోగ కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

### యోగలో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



యోగా గురువులకు సన్మానం

**రాజేంద్రనగర్, జూన్21(నమస్తే ఉదయం):** ప్రతి ఒక్కరూ యోగా చేయాలని, యోగా ద్వారా ఆరోగ్యం లభిస్తుందని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. అత్తాపూర్ లక్ష్మీ నగర్ పార్కులో జరిగిన యోగ డేలో ఆయన పాల్గొని కాలనీవాసులతో కలిసి యోగా చేశారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

**వ్యవసాయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో...**

వ్యవసాయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన యోగా డేలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పి.రఘురామి రెడ్డితో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. యోగా డేలో వందలాది మంది విద్యార్థులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో...**

రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎర్ర అంజయ్య ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో యోగా డే నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు యోగా డేలో పాల్గొని విన్యా సాలు చేశారు.

**ప్రతిరోజు యోగా చేయాలి : వై శ్రీధర్**

ప్రతిరోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్యవంతంగా ఉంటామని బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యతిపతి శ్రీధర్ అన్నారు. శుక్రవారం వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్ లో జరిగిన యోగా డేలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు యోగా చేయాల న్నారు. ఈ సందర్భంగా యోగా నేర్పించే గురువులను సన్మానించారు.


యోగా డేలో పాల్గొని విన్యాసాలు చేస్తున్న రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎర్ర అంజయ్య, అధ్యాపకులు

# సింగరేణికి అన్యాయం చేయను!

(మొదటి పేజీ తరువాయి)

విడనాడాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గనుల అభివృద్ధి చట్టం 17(ఏ) సెక్షన్-2 ప్రకారం ప్రభుత్వరంగ సంస్థలకు ఉదారంగా గనులు కేటాయించే అధికారం కేంద్రానికి ఉంటుందని చెప్పారు. శుక్రవారం గనుల వేలం ప్రారంభం సందర్భంగా భట్టి మాట్లాడుతూ, సింగరేణి తెలంగాణకే ఆయువుపట్టు లాంటిదని చెప్పారు. 2015లో గనుల అభివృద్ధి చట్టం తెచ్చే వరకు 136 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణికి రాష్ట్రంలోని బొగ్గు బ్లాక్‌లన్నింటి మీద గుత్తాధిపత్యం ఉండేదని భట్టి గుర్తు చేశారు. చట్టం వచ్చాక దానికి గండి పడిందని తెలిపారు. సింగరేణి అన్వేషించిన గనులను కూడా ప్రైవేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆక్షేపించారు. ఇప్పటికే రెండు గనుల వేలం పూర్తయిందని, సత్తుపల్లిగనిని అవంతిక సంస్థకు, కోయగూడెం బ్లాకును అరో ఇన్‌ఫ్రాకు కట్టబెట్టారని భట్టి విచారం వ్యక్తం చేశారు.

సుదీర్ఘ చరిత్ర ఉన్న సింగరేణి సంస్థ ఇప్పుడు 39 బొగ్గు గనులతో 42 వేల మంది కార్మికులతో నడుస్తోందని చెప్పారు. ఉన్న గనుల్లో బొగ్గు నిల్వలు లేక కొన్ని మూత పడనున్నాయని చెప్పారు. రానున్న ఐదేళ్లలో 8 భూగర్భ గనులు, మూడు ఓపెన్ కాస్ట్ గనులు మూత పడబోతున్నాయని, ఆ తర్వాత మరో ఐదేళ్లలో 5 భూగర్భ గనులు, 6 ఓపెన్‌కాస్టులు మూతపడతాయని వివరించారు. 2037-38 నాటికీ మరో 5 గనులు మూత పడనున్నాయన్నారు. రానున్న 15 ఏళ్లలో సింగరేణి మరింత కుదించుకుపోయి 12 గనులు, 8 వేల మంది కార్మికులు మిగులుతారని చెప్పారు. సింగరేణి సంస్థకు గోదావరి, ప్రాణహిత పరీవాహక




ప్రాంతంలో ఉన్న 1400 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలపై గుత్తాధిపత్యాన్ని పునరుద్ధరించాలని భట్టి డిమాండ్ చేశారు. కిషన్‌రెడ్డి ప్రధానిని కలిసేందుకు అనుమతి తీసుకుంటే ముఖ్యమంత్రితో పాటు అన్ని పార్టీల నేతలను తీసుకొని వచ్చి కలుస్తామన్నారు. తెలంగాణ ప్రాంత బిడ్డగా కిషన్‌రెడ్డి సింగరేణికి న్యాయం చేయాలని కోరారు.

రానున్న రోజుల్లో 4000 మెగావాట్ల యాదాద్రి పవర్ ప్లాంట్‌కు, మరో 4 వేల మెగావాట్ల ఎన్టీపీసీకి, సింగరేణి నిర్మించతలపెట్టిన 800 మెగావాట్ల ప్లాంట్‌కు 24 మిలియన్ టన్నుల బొగ్గు అవసరం ఉందని ప్రస్తావించారు వేలమంది సింగరేణి కార్మికులు, పరోక్షంగా ఆధారపడిన లక్షల మంది తెలంగాణ ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సింగరేణి సంస్థకు గనులు కేటాయించాలని విజప్తి చేశారు.

ఇప్పటికే వేలంపాటలో రెండు గనులు గెలుచుకున్న సంస్థలు ఇవ్వజూపిన ఆదాయం కన్నా 0.5 శాతం అదనంగా ఇవ్వడానికిసింగరేణి సిద్ధంగా ఉందని చెప్పారు. గనుల అభివృద్ధి చట్టాన్ని వెంటనే సవరించి తక్షణమే గనులు కేటాయించాలని కోరారు. మంత్రి కిషన్‌రెడ్డికి ఇదే అంశంపై వినతిపత్రాన్ని అందించారు.



## రెండు సంవత్సరాల ఉద్యాన డిప్లమా కోర్సులకు
# అప్లికేషన్ ఆహ్వానం

**హైదరాబాద్, జూన్ 21 (నమస్తే ఉదయం):** శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయంలో రెండు సంవత్సరాల ఉద్యాన డిప్లమా కొరకు నోటిఫికేషన్ జారీ చేసింది. రెండు సంవత్సరాల వ్యవధి గల ఉద్యాన డిప్లమాలో మొత్తం 200 సీట్లు ఉంటే, ఉద్యాన విశ్వ విద్యాలయం పాలిటెక్నిక్‌లు ఆదిలాబాద్, రామగిరి జిల్లా కొల్లాపూర్ పాలిటెక్నిక్ లో 40 చొప్పున ఇంటెక్ కెపాసిటీ ఉంది. అలాగే మరో రెండు అఫీలేటెడ్ పాలిటెక్నిక్ లు కూడా అడ్మిషన్లు తీసుకుంటున్నాయి.

సూర్యపేటలోని గడ్డిపల్లిలో గల గంటా గోపాల రెడ్డి ఉద్యాన పాలిటెక్నిక్, అలాగే మహబూబాబాద్ లోని తొర్రూర్ లో గల విశ్వదార హార్టికల్చర్ పాలిటెక్నిక్ ల్లో కూడా 40 చొప్పున సీట్లు ఉన్నాయి. ఇప్పటికే అప్లికేషన్లు తీసుకుంటుంది. ఈ నెల 15 నుంచి మొదలైన అప్లికేషన్లు వచ్చే నెల అంటే జూలై 15 వరకు స్వీకరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పాలీసెట్ 2024 లేదా పదో తరగతి అయిన వాళ్ళు లేదా ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులు డిప్లమాకు దరఖాస్తు చేసుకోవచ్చు. పాలీసెట్-2024 ర్యాంకు లేదా సమానమైన పరీక్ష ద్వారా ప్రతిభ ఆధారంగా విద్యార్థుల అడ్మిషన్లు ఉంటాయి. 31.12.2024 నాటికి కనీసం 15 సంవత్సరాలు, గరిష్టంగా 22 సంవత్సరాల వయసు కలిగి ఉండాలి. 60 శాతం సీట్లు గ్రామీణ ప్రాంతాల్లో కనీసం నాలుగు సంవత్సరాలు చదివిన విద్యార్థులకు కేటాయిస్తారు. అన్ని కళాశాలలో హాస్టల్ ఉంది.

**మోజెర్ల ఉద్యాన కళాశాలలో ఉద్యాన డిప్లమా**

వనపర్తి జిల్లా మోజెర్లలోని ఉద్యాన కళాశాల ప్రాంగణంలో కొల్లాపూర్ ఉద్యాన పాలిటెక్నిక్ ఉన్నది. ఇక్కడ విద్యార్థిని, విద్యార్థులకు కావాల్సిన బోధన, బోధనేతర సిబ్బందితో పాటు హాస్టల్ వసతి, ప్రయోగశాలలు, తోటల విస్తీర్ణం ఉన్నది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ముఖ్యంగా వనపర్తి, నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాల విద్యార్థులకు ఇక్కడి ప్రాంగణం దగ్గరగా ఉంది. కాబట్టి ఇక్కడ అడ్మిషన్లు తీసుకుంటే వాళ్లకు అన్ని విధాల మేలుగా ఉంటుంది అని పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పిడిగం సైదయ్య చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని పేర్కొన్నారు. ఉద్యాన పంటల విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యం, ఉద్యాన ఉత్పత్తులకు పెరుగుతున్న ఆదరణ నేపథ్యంలో, భవిష్యత్తులో శిక్షణ పొందిన ఉద్యాన మానవ వనరులకు మేలైన ఉపాధి అవకాశాలు ఉంటాయి. ప్రత్యేకించి గ్రామీణ యువత ఉద్యాన డిప్లమా పూర్తి చేసినట్లయితే ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయి. నర్సరీ మొదలుకొని చీడపీడల యాజమాన్యం, ఉద్యాన పంటల శాస్త్రీయ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలలో మెలకువలు అలాగే పంట కోత అనంతరం విలువల జోడింపు వంటి అంశాలపై విద్యార్థులకు డిప్లమా లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వబడుతుంది.

రెండు సంవత్సరాల ఉద్యాన డిప్లమా పూర్తిచేసిన విద్యార్థులకు ఉద్యాన పరిశ్రమలు, ఆయిల్ ఫామ్ పరిశ్రమలు తోపాటు అనేక విభాగాలలో ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. నేరుగా బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో హార్టి సెట్ ద్వారా సీటు సంపాదించవచ్చు. విత్తన, పురుగుమందులు, ఎరువుల కంపెనీల్లో అనేక అవకాశాలు ఉన్నాయి.

మరిన్ని వివరాలకు అడ్మిషన్‌కు సంబంధించి మరిన్ని వివరాల కోసం హెల్ప్‌డెస్క్ నెంబర్లు: 9652456779, 833981354 లను సంప్రదించాలని విశ్వవిద్యాలయం రిజిస్టర్ తెలిపారు.

## రాజ్యసభ పక్షనేతగా
# జెపి నడ్డా?

(మొదటి పేజీ తరువాయి)

మోదీ తొలి కేబినెట్‌లో సైతం ఆయన ఇదే శాఖను నిర్వహించారు. ఇక 2020లో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు జేపీ నడ్డాకు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు అప్పగించిన విషయం విధితమే.

## రెండురోజుల పర్యటనకు
# బంగ్లా ప్రధాని రాక

(మొదటి పేజీ తరువాయి)

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌తోపాటు ప్రధాని నరేంద్ర మోదీతో బంగ్లా ప్రధాని హసీనా సమాశమవ నున్నారు. మరోవైపు జూన్ 9వ తేదీ ప్రధాని మోదీతోపాటు ఆయన కేబినెట్ ప్రమాణ స్వీకారం చేసింది. ఈ కార్యక్రమానికి వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. వారిలో బంగ్లా ప్రధాని షేక్ హసీనా కూడా ఉన్నారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో బంగ్లా ప్రధాని షేక్ హసీనా భేటీ అయిన విషయం విధితమే.

## ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ

(మొదటి పేజీ తరువాయి)

రూ.2లక్షల మేర రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని నిర్ణయం తీసుకున్నామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇదిలా ఉంటే.. రైతు భరోసా పథకం అమలుపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రైతు భరోసా పథకంపై మంత్రివర్గ ఉపసంఘం వేశామని ముఖ్యమంత్రి తెలిపారు. జులై 15లోపు ఉపసంఘం నివేదిక ఇస్తుందని.. ఆ రిపోర్ట్ ఆధారంగానే రైతు భరోసా విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు. కేవలం కేబినెట్? భేటీలో చర్చించి నిర్ణయం తీసుకోకుండా.. ఆసెంబ్లీలో చర్చించి అందరి దగ్గరి నుంచి ప్రతిపాదనలు తీసుకున్న తర్వాతే తుది నిర్ణయానికి వస్తామని వివరించారు.

# సుస్థిరతకే దేశ ప్రజల ఓటు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ, ప్రజల అంచనాలకు అనుగుణంగా తమ ప్రభుత్వం ఫలితాలు చూపెట్టిందని, పనితీరు ఆధారంగానే ప్రజలు 60 ఏళ్ల తర్వాత వరుసగా మూడోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని చెప్పారు. తమ కంటే ముందు అధికారంలో ఉన్న ప్రభుత్వాలను ప్రస్తావిస్తూ, గత శతాబ్దంలోని చివరి దశాబ్దంలో అస్థిర ప్రభుత్వాలను చూశామనీ, పదేళ్లలో ఐదుసార్లు ఎన్నికలు జరిగాయని అన్నారు. ఎన్నికలకే దేశం పరిమితమైందే కానీ ఎలాంటి ప్రగతి సాధించలేకపోయిందన్నారు. ఇలాంటి అస్థిరత, అనిశ్చితి సమయంలో ఇండియాను ముందుకు తీసుకువెళ్తేందుకు తాము పగ్గాలు చేపట్టామని, పలు ఒడిదుడుకులను ఎదుర్కొన్నామని చెప్పారు. ఇదంతా గతమని, ఇప్పుడు ఇండియా సుస్థిర ప్రభుత్వ శకంలోకి అడుగుపెట్టిందని, ప్రజాస్వామ్యం మరింత పటిష్టమైందని అన్నారు. ప్రజాస్వామ్య పటిష్టతలో జమ్మూకశ్మీర్ పాత్ర కీలకమని చెప్పారు. మానవత్వం, ప్రజాస్వామ్యం, కశ్మీరియత్ కోసం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి కన్న కలలు సాకారం కానున్నాయని అన్నారు. ఈ ఎన్నికలతో జమ్మూకశ్మీర్ ప్రజలు స్థానిక ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం, తద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాలు సైతం జరుగుతున్నాయని చెప్పారు. రూ.1,500 కోట్ల విలువచేసే 84 ప్రధాన అభివృద్ధి ప్రాజెక్టులను గురువారం ప్రారంభించనున్నట్టు కూడా ప్రధాని ఈ సందర్భంగా ప్రకటించారు. రూ.1,800 కోట్లతో వ్యవసాయరంగానికి చెందిన ప్రాజెక్టులను ప్రారంభించ నున్నామని, కొత్త జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు నిర్మించనున్నామని చెప్పారు. గత పదేళ్లలో కశ్మీర్ స్టార్టప్‌లు, స్కిల్ డవలప్‌మెంట్, క్రీడల్లో ముందుకు దూసుకెళ్లోందని, పాలిటెక్నిక్ సీట్లు పెరిగాయని, న్యూ స్కిల్స్‌కు అవకాశాలు పెరగాయని, ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్ నిర్మాణాలతో పాటు కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణం కూడా జరుగుతోందని చెప్పారు. జమ్మూకశ్మీర్‌లో శాంతి స్థాపనకు అవరోధం కలిగించే టెర్రరిస్టులకు గుణపాఠం చెప్పేందుకు తమ ప్రభుత్వం ఎంత మాత్రం వెనుకాడదని స్పష్టం చేశారు.

# ఆచార్య జయశంకర్ స్ఫూర్తి ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)


ఆద్యంతం అందరికీ స్ఫూర్తిగా నిలిచారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఆశలే శ్వాసగా ఆయన జీవితం గడిపారని అన్నారు. జయశంకర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఆయనను స్మరించుకున్నారు. ఆయన చిత్రపటం వద్ద సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు నివాళి అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో చాలా చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు.

తెలంగాణ భవన్‌లో మాజీ ంత్రులు జగదీశ్ రెడ్డి తదితరులు జయశంకర్ విగ్రహం వద్ద నివాళి అర్పించారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన సమయంలోనే తెలంగాణ ప్రాంతానికి జరగనున్న అన్యాయంపై ఆచార్య జయశంకర్ మాట్లాడారని చెప్పారు. జీవి తాంతం తెలంగాణ ప్రాంతానికి జరుగ ుతున్న అన్యాయం, వివక్షపై తెలంగాణ ప్రజ లను జాగృతం చేశారన్నారు. జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తితోనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం ఆయన స్ఫూర్తితోనే కెసిఆర్ కృషి చేసారన్నారు. ప్రొఫెసర్ జయ శంకర్ వర్ధంతి సందర్భంగా వరంగల్‌లో ఆచార్య జయశంకర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## వార్షిక బ్రహ్మోత్సవాలలో
# మూడవ రోజు శ్రీజ్ఞానాంబికదేవికి పుష్పాబిషేకం

**కొత్తకోట, జూన్ 21(నమస్తే ఉదయం):** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానము సప్తమాదశ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈరోజు మూడవరోజు శ్రీజ్ఞానాంబికదేవికి పుష్పాబిషేకం మరియు శ్రీ చక్రానికి కుంకుమార్చన జరిగింది. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం భక్తులకు కొత్తకోటకు చెందిన ఆనంద్ జ్యూవెలరీ వర్క్స్ యజమానులు అన్నదానం చేశారు.





## గాన్సిమియా గూడ రైతులకు కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వాలి

### - చిలకమార్రి మహేందర్ ముదిరాజ్

### రైతులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

**రాజేంద్రనగర్,జూన్ 21(నమస్తే ఉదయం):**
ఇందిరా గాంధీ హయాంలోని 1970 సంవత్సరంలో ఇచ్చిన భూములకు పట్టాలు ఉండి ఎలాంటి ప్రభుత్వ పథకాలు రైతులకు అందడం లేదని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి మహేందర్ ముదిరాజ్ తెలిపారు.శుక్రవారం
ప్రజా వాణిలో ఘన్సిమియగూడ రైతులు తమ పొలాలకు పాత పాస్ పుస్తకాలు తీసుకొని కొత్త పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చి రైతు బంధు,రైతు బీమా,రైతులకు రుణాలు,సబ్సిడీలు ఇవ్వాలని ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,ప్రజా వాణి ఇంచార్జి డాక్టర్ జి చిన్నారెడ్డి, దివ్య లకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఇమ్రాన్,తోక మల్లేష్,తోక జంగయ్య,మాజీ వార్డు సభ్యులు యం రవీందర్ గౌడ్ దేపల్లె సుజాత,మల్లేష్ గౌడ్,గ్రామ రైతులు పాముల సిద్దయ్య,దారమోని బాబు,జిల్లా సురేష్,దివాకర్, ప్రవీణ్, సత్తమ్మ, చంద్రకళ,రాజు,పారెపల్లి మల్లేష్,బాలరాజ్,లింగామయ్య, యాదయ్య, చంద్రయ్య, ప్రభాకర్,శేకర్,దారమోని రాములు,బన్నీ తదితరులు పాల్గొన్నారు.



## మధుబన్ కాలనీలో యోగా చేస్తున్న వాకర్స్ టీం

**జల్‌పల్లి, జూన్ 21 (నమస్తే ఉదయం):**
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మదుబన్ కాలనీలో మునగపాటి చంద్రయ్య, అడికె రాజు, గోవిందరాజ్, మేకల వెంకటేష్, దన్ను సింగ్, యాదగిరిలు యోగాలో పాల్గొన్నారు.

## హైదరాబాద్ నుంచి జూ పార్క్ తరలింపు.. క్లారిటీ!


**హైదరాబాద్,జూన్ 21(నమస్తే ఉదయం):** బహదూర్ పూరా నుంచి నెహ్రూ జూలాజికల్ పార్క్ తరలింపు అవాస్తవం అని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.ఈ విషయమై పిసిసిఎఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ మోహన్ పర్గెయిన్(తెలంగాణ మెంబర్) క్లారిటీ ఇచ్చారు.షాద్ నగర్




తరలిస్తున్నట్లు జరిగిన ప్రచారం అవాస్తవం అని పేర్కొన్నారు.
నగరం నుంచి ఇతర ప్రాంతాలకు షిఫ్ట్ చేయాలన్న ప్రతిపాదన కూడా లేదని వివరణ ఇచ్చారు.కాగా,జూ పార్కుకు నిత్యం వందలాది మంది వస్తుంటారు.

## షాద్నగర్‌లో వ్యక్తిపై హెూటల్ యజమాని కత్తితో దాడి

**షాద్నగర్,జూన్ 21(నమస్తే ఉదయం):** హెూటల్లో పనిచేస్తున్న కార్మికుడిపై యాజమాని కత్తితో దాడి చేసిన ఘటన షాద్నగర్ పట్టణంలో గురువారం రాత్రి జరిగింది.స్థానికుల సమాచారం..మొగిలిగిద్ద గ్రామానికి చెందిన అహ్మద్ పట్టణంలోని ఓ హెూటల్లో పని చేస్తున్నాడు. రాత్రి సమయంలో అహ్మద్ చెప్పిన మాట వినలేదని యాజమాని సాబీర్ కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు.విషయం తెలుసుకున్న పోలీసులు సాబీర్ను అరెస్ట్ చేశారు.







యోగా చేస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

# యోగ నిత్య జీవితంలో భాగం కావాలి

### జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి

**వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 21(నమస్తే ఉదయం):**
యోగ అనేది నిత్య జీవితంలో ఒక భాగం కావాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి అన్నారు.

శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా అయిష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ మాట్లాడుతూ సనాతన కాలం నుండి భారత దేశంలో ప్రతిరోజూ మన భారతీయులు చేసే యోగా ఆసనాలు నేడు ప్రపంచ ప్రాచుర్యం పొంది ప్రపంచ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. నిత్యం యోగా ద్వారా ఆరోగ్యంతో పాటు మనశ్శాంతి, చురుకుదనం పెరుగుతుందన్నారు. యోగా చేసే విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు వారు నిత్య జీవితంలో చేసే పనుల్లో చాలా చురుకుగా ఉంటారని అన్నారు. గర్భిణీలు యోగా చేయడం ద్వారా సుఖ ప్రసవాలు జరుగుతాయని డాక్టర్లు చెప్తున్నారన్నారు.

ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో యోగా ఒక భాగం కావాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ విద్యార్థులు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటూ జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. తద్వారా విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చు అన్నారు. ఐ.ఐ.టి, ఎన్.ఐ.టి. పెద్ద పెద్ద యూనివర్సిటీల్లో చదవాలని లక్ష్యంగా పెట్టుకోవాలని విద్యార్థులను సూచించారు.

స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ...



సాంకేతిక యుగంలో మానసిక ఒత్తిడి, ప్రతి ఒక్కరూ లేచినప్పటి నుండి ఉరుకులు పరుగులతో పనిచేస్తుంటారని తద్వారా ఆరోగ్యం త్వరగా కోల్పోయే ప్రమాదం ఉంటుందన్నారు. అందువలన ప్రతిరోజూ యోగా చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం పొందవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగా చేయాలని సూచించారు.

అనంతరం దాదాపు 40 నిమిషాల పాటు యోగాసనాలు చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ , యూత్ అండ్ స్పోర్ట్స్ జిల్లా అధికారి సుధీర్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, నేషనల్ కోచ్ మరియు వనపర్తి డిస్ట్రిక్ట్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సుగుణ , ప్రెసిడెంట్ రాంరెడ్డి, వై స్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి విద్యార్థులు పాల్గొని యోగా చేశారు.

# ఐఐఆర్ఆర్‌లో రెయిన్ ఔట్ షెల్టర్ ప్రారంభం

### ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎస్‌బిఐ మేనేజింగ్ డైరెక్టర్ (ఫౌండేషన్) సంజయ్ ప్రకాష్

**రాజేంద్రనగర్, జూన్21(నమస్తే ఉదయం):**
రాజేంద్రనగర్‌లోని భారతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐ ఆర్ఆర్)లో శుక్రవారం రెయిన్ ఔట్ షెల్టర్ కు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఫౌండేషన్) సంజయ్ ప్రకాష్ తో పాటు ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరంలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంజయ్ ప్రకాష్ మాట్లాడుతూ, దేశ ప్రజలకు అన్నం పెట్టే రైతాంగానికి మేలు చేయడానికి చేపట్టే ప్రాజెక్టులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారమందిస్తుందన్నారు. ఇటీవల కాలంలో నేరుగా విత్తే వరి సాగు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగంలో వేగంగా ప్రజాధరణ పొందుతున్నదని తమ దృష్టికి వచ్చిందని గుర్తు చేశారు. సమావేశంలో పాల్గొన్న ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం మాట్లాడుతూ...నాటు పద్ధతితో పోలిస్తే నేరుగా విత్తే వరి సాగువలన చాలా ప్రయోజనాలు ఉన్నాయన్నారు. 40శాతం నీరు, కూలీల ఖర్చు, 20 నుంచి 30 శాతం సాగు ఖర్చులు ఆదా ఆవడంతో పాటు మిథైన్ గ్యాస్ విడుదలను తగ్గించి సమమైన దిగుబడిని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా డైరెక్టర్ డాక్టర్ వికేసింగ్, ఐఐఓఆర్ డైరెక్టర్ డాక్టర్ వై. మాథూర్, ఐ ఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి, అటారీ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎస్ మీరా, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణసంచాలకులు డాక్టర్ వి.సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.




### ఆరోగ్యం, పోషకాహార స్థితి, విద్య,జీవన నాణ్యతను మెరుగుపరచడానికి

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

### - కేశంపేట జడ్పిటిసి

### తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

**షాద్ నగర్,జూన్21(నమస్తే ఉదయం):**
ఆరోగ్యం,పోషకాహార స్థితి, విద్య,జీవన నాణ్యతను మెరుగుపరచడానికి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం అని కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కేశంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు అందిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ... జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం(ఎన్ డిడి) ప్రతి సంవత్సరం రెండు ఎన్ డిడి రౌండ్ల ద్వారా దేశంలోని ప్రతి బిడ్డను పురుగుల రహితంగా మార్చడానికి ఈ దినోత్సవం పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాల ప్లాట్ ఫారం ద్వారా వారి మొత్తం ఆరోగ్యం,పోషకాహార స్థితి,విద్య,జీవన నాణ్యతను మెరుగుపరచడానికి నులిపురుగుల నిర్మూలన దినోత్సవం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో కేశంపేట్ మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిఖిత,స్థానిక ఇంచార్జ్ ఎంపీడీవ, ఎంపీఓ,ఉన్నత పాఠశాల హెచ్ఎం,ఉపాధ్యాయులు,హాస్పటల్ సిబ్బంది, ఏఎన్ఎం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నూలి పురుగుల నివారణ మందు చుక్కలను వేస్తున్న జెడ్పిటిసి

# నేచర్ క్యాంపుకు నెలవుగా...

# 'ఫారెస్టిక్' పార్కు

తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఎకో టూరిజం చూడాల్సిందే.

నార్సింగి సమీపంలో నేచర్ క్యాంపులకు మంచి స్పందన

సాయంత్రం మొదలై తెల్లందాక కొనసాగే ప్రకృతి శిబిరం

ఎక్కడ ప్రారంభమవుతుంది..? ఏలా ముగుస్తుంది యాత్ర

సహజ వనరులతో ఏ కో టూరిజం అభివృద్ధికి కృషిచేస్తున్న సంస్థ వైస్ చైర్మన్. ఎండి డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డిఐఎస్ఎస్

ప్రకృతి పర్యాటకానికి పెద్దపీర ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ రంజిత్ నాయక్











**రాజేంద్రనగర్,జూన్ 19 (నమస్తే ఉదయం):** అదో ఆహ్లాదభరిత ప్రకృతి సిద్ధవనం.అక్కడ గుట్టలు, అడువులు, సెలఏళ్ల చెక్ డ్యామ్లు,పక్షులకిలలూ చాలు సహజం.ప్రకృతి ప్రసాధించిన వరప్రసాదం బావించాల్సిందే.కనుచూపు మేరలో ఓ వైపు చూస్తే ఆకాశహార్మోనాలభవన సముదాయాలు...రాత్రింభవళ్లు వాహనాల రద్దీతో ఔటర్ రింగ్ పార్కుకు అనుకునే ఉంటుంది.కానీ చాలామందికి ఈ ఎకో టూరిజం పార్క్ గురించి తెలియదు తెలుసుకుంటే అక్కడి వెళ్లి ప్రకృతిని అస్వాదించాల్సిందే మరీ అదే మన తెలుగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ అభివృద్ధి చేసిన అందుబాటులోకి తీసుకువచ్చిన ఫారెస్టిక్ పార్కు ఏ కో టూరిజం అందాలను వేచర్ క్యాంపులద్వారా ప్రకృతి ప్రేమికులను ఆనందించేస్తుంది తెలంగాణ ఫారెస్ట్ డవలప్మెంట్ కార్పొరేషన్. ఔటర్ రింగ్ రోడ్డుకు అనుకునినార్సింగి సమీపంలోని చిలుకూరు ఫారెస్ట్ రేంజ్ లో గలఫాలెస్టిక్ పాడ్కు ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటుంది.సహసిద్ధ అటవీ శిబిరాల ద్వారా ఇక్కడ అందులో ఉన్న ఎకో టూరిజం ఆదరణ పొందుతుంది.ముందుగా నమోదు చేసుకున్న వారికి మాత్రమే బృందాలుగా ఈ ఫారెస్ట్ అడ్వెంచర్ యాత్రకు అవకాశం కల్పిస్తారు.అందుకోసం తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కావలసిన ఏర్పాట్లు సిద్ధం చేసింది.అటవీ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ పాలెస్ట్రీట్ పాడ్కు పేరిట నేచురల్ పార్కును అభివృద్ధి చేసింది.ఈ పాడ్కులో సహజ అటవీ ప్రాంతంలో ట్రెక్కింగ్ విధంగా ఉంటుందో నేచర్ క్యాంపు ద్వారా వచ్చే వారికి అవగతం చేస్తోంది.ఆ నేచర్ క్యాంపు విశేషాలు ఇలా ఉన్నాయి.క్యాంపు ఏవిధంగా కొనసాగుతుంది. క్యాంపుకు నమోదు చేసుకున్న ప్రకృతి ప్రేమికులు పాడ్కులోని డైన్ ట్రీ రచ్చబండ వద్దకు చేరుకున్నారు.ఇక అక్కడి నుంచి మొదలవు తుంది వారి ప్రకృతివిహార,అంతకు ముందే ఎ కో టూరిజం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్,ప్రాజెక్టు మేనేజర్ కె.సుమన్,వాండేరింగ్ బి.రాఘవేంద్ర నేచర్ క్యాంపు పోజలైన వారికి క్యాంపు ఏవిధంగా కొనసాగుతుంది..ఏలాముగుస్తుందో వివరిస్తారు.అలా...హైరింగ్ చేస్తూ మర్రిచెట్టు రచ్చబండ దగ్గర టీం బిల్డింగ్కు బృందం చేరుకుంది. అక్కడ ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలలో ఆసక్తిగా పాల్గొన్నారు.అనంతరం చెక్ డ్యామ్ వద్దనైట్ క్యాంపింగ్ అక్కడేనైట్ ఉండాలి.ఎవరికి వారు బసచేసేందుకు ఆవాసం ఏర్పాటు చేసుకోవాలి. అందరు తమకు ఇచ్చిన టెంట్ల పరికరాలను బిగించుకుని గుడారాలు వేసుకోవాలి.ఇక అందరు భోజనాలు చేసి,దీపాలువెలిగించుకుని ట్రెక్కింగ్ చేస్తారు. ప్రకృతి ఒడిలో చిత్రిల్లో చిమ్మచీకట్లో వారి ఆవాసం ప్రాంతంలో వద్దూ అనుకున్న కొంత భయం వెబ్బడిస్తుంది.కనుక మంటలు ఏర్పాటు చేసుకుని ఆ మాట,ఈ మాటలతో పాటు పాటలతో ఆనందంగా గడిపేస్తారు. తెల్లారి ఉదయం 8.48 గంటలకు పక్షల వీక్షణ ఉంటుంది.ఈ కార్యక్రమంలో క్యాంపుకు పోలైన ప్రతి ఒక్కడు నిమగ్నమవుతారు. పక్షుల వివరాలు సూచించే సమాచారాలతో కూడిన బ్రోచర్లు అందజేసే నిర్వాహకులు దూరంగా ఉన్న పక్షులను గుర్తించే వీలుగా బైనాక్యులర్స్ ఇస్తారు.దుర్బిణీలతో చాదాపు 18 రకాలపక్షులను అక్కడ గుర్తించిట్లు క్యాంపుకు వెళ్లిన ప్రకృతి ప్రేమికులు తెలిపాడు. అనంతరం పెద్దచెడువు గట్టు మీదకు చేరిన యాత్రీకులకు బ్రేక్ ఫాస్ట్ రడీగా ఉంటుంది.టిఫిన్ చేసిన యాత్రీకులు అడ్వెంచర్ పార్కుకు చేరుకుంటారు.అక్కడరివర్ క్రాసింగ్,వాలీ క్రాసింగ్ క్లింబింగ్ వంటివి చేయాల్సి ఉంటుంది. చిన౦గా వివిధ చెట్క,మొక్కల అవశ్యత,వాటి ప్రాముఖ్యతను తెలుసుకునే వీలు కల్పిస్తారు.పర్యావరణం సమతూకంగా ఉంటేనే సహజ సిద్ధ అడవుల పరిరక్షణ సాధ్యమని అవసరాలను ప్రకృతి తినియంలో పాల్గొన్న వారి అర్థమయ్యే రీతిలో వివరిస్తారు.ఒక సారి ఈ నేచురల్ క్యాంపుకు వెతికే మనం ఐటి హబ్ కాంక్రీట్ జంగిల్కయిన మహాన గరంలోనే ఉన్నామా..? ఆశ్చర్యానికి గురికావలసిందే మరో మీరు ఒక సారి ప్రయత్నిస్తారని భావిస్తున్నాం...!!

**ప్రకృతి పర్యాటకానికి పెద్ద పీర : రంజిత్ నాయక్ ఐఎస్ఎస్..**

తెలంగాణ రాష్టంలో రానున్న రోజుల్లో ప్రకృతి పర్యాటకానికి పెద్దపీర వేయనున్నట్లు ఎకో టూరిజం ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ రంజిత్ నాయక్ తెలిపారు. తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్,మేకేజింగ్(ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేట్ ఆఫ్ ఫారెస్ట్స్) డైరెక్టర్ డాక్టర్ జి.చంద్రశేఖరెడ్డి ఐఎస్ఎస్ స్వీయ పర్యవేక్షణలో అభివృద్ధి చేసిన ఫారెస్టిక్ పార్కు,మరింతగా అభివృద్ధి చేసిన బోటానికల్ గార్డెన్,పాలపిట్ట సైకిల్లింగ్ పార్కులు విశేష ఆదరణ పొందు తున్నాయని ఆయన నివరించారు.ఫారెస్టిక్ పార్కులో నిర్వహిస్తున్న నేచర్ క్యాంపు ఒక్కో శిబిరానికి 20 నుంచి ఇలి మందికి పైగా ప్రకృతి ప్రేమికులు రావడం జరుగుతుందన్నారు.రానున్నరోజుల్లో ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశా సూచిస్తుందన్నారు.

ఈ నేచర్ క్యాంప్ మద్యం నిషేధిత శిఖిరంగా కొనసాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.నేచర్ క్యాంప్ బుకింగ్ కోసం ఫోన్ నంబర్లు 9493849399 లేదా 9346364883లపై సంప్రదించాలని కోరారు.









**Printed and Published M. DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, HNO:6-2-4/1,Shivaram pally ,Rajendranager, Ranga Reddy Dist, Telangana State -500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally, NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.VANITHA REDDY. "RNI. Title- Code: TEL TEL 12232**. Cell: 89779 39135.